క్లుప్తంగా

పరిశుభ్రతపై నిర్లక్ష్యం వద్దు



అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ కమిషనర్

కోల్‌సిటీ: వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఫైవ్ ఇంక్లయిన్ ప్రాంతంలోని ప్రజా మరుగుదొడ్డి ఆవరణం శుభ్రం చేయించారు. అలాగే క్లీన్ లీ నెస్ టార్గెట్ యూనిట్ కింద గుర్తించిన రెయిన్‌బో పాఠశాల ప్రాంతంలోని చెత్త కుప్పలను తొలగించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి కార్యక్రమాన్ని పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సంపత్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్లు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

పంటపొలాల పరిశీలన

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ శివారులో ఇటీవల అధిక వర్షాలకు నీట మునిగిన ముంపు పొలాలను రామగుండం మండల వ్యవసాయాధికారి కె.ప్రకాశ్, విస్తరణ అధికారి శ్రీకాంత్ మంగళవారం పరిశీలించారు. మల్కాపూర్ గ్రామ శివారులోని వరద నీటితో ముంపునకు గురైన వరి పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక పంట నష్టం వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పంట నష్టం జరిగిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేసుకుంటామని పేర్కొన్నారు. పంట నష్టం జరిగిన రైతులు పట్టాదార్ పాస్‌బుక్కు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వాలని సూచించారు. రైతులు, డీసీసీ కార్యదర్శి ఎండీ రహీం ఉన్నారు.

పాలకుర్తి మండలంలో..

పాలకుర్తి: మండల పరిధిలోని గ్రామాల్లో రెండురోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా రైతుల పంటలను మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ మంగళశారం పరిశీలించారు. వరి, పత్తి పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వర్షం నీరు పత్తి చేలల్లో నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాలు తగ్గిన తర్వాతే పంటలకు యూరియా, ఎరువులు వేయాలని సూచించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు అంతర్గాం తహసీల్దార్ రవీందర్‌పటేల్ మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఎస్సై గుండేటి సంధ్యారాణి, ఎమ్మెల్యే సోదరుడు, డీసీసీ నాయకుడు అయోధ్యసింగ్‌ఠాకూర్, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి

ఓదెల: రాబోయే స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, ఓదెల మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గంట రాములుయాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని గుంపులలో మంగళవారం ఆరు గ్రామాలకు చెందిన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో వార్డుస్థాయి నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వరకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. పొత్కపల్లి సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గట్టు రమాదేవిశ్రీనివాస్, మాజీ సర్పంచులు రాజిరెడ్డి, కొమురయ్యయాదవ్, చిరంజీవి పాల్గొన్నారు.

నానో యూరియాతో అధిక దిగుబడి

ఎలిగేడు: నానో యూరియా ప్లస్ వాడకంతో అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయశాఖ అధికారి ఎం.ఉమాపతి పేర్కొన్నారు. ఎలిగేడు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నానో యూరియా ప్లస్‌పై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా ప్లస్ బాటిళ్లను రైతులకు విక్రయించారు. ఏవో మాట్లాడుతూ కలెక్టర్ కంపనీ ప్రతినిధులతో మాట్లాడి రూ.250లకే దొరికే నానోయూరియా ప్లస్‌ను రూ.150లకే అందించడానికి ఒప్పించారన్నారు. సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, ఏఈవో సురేశ్, ఎలిగేడు సహకార సంఘం సీఈవో కేశెట్టి విక్రమ్ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో రైతులకు నానో యూరియా వాడకంపై మండల వ్యవసాయాధికారి ఉమాపతి మంగళవారం అవగాహన కల్పించారు.

నాయీబ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక



వైస్ ప్రెసిడెంట్ రవి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక మంగళవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా సతీశ్, ప్రధాన కార్యదర్శి అశోక్, వైస్ ప్రెసిడెంట్‌గా కాలనీకి చెందిన నాగవెల్లి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐదు డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, కాలనీ నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

వెలుగులోకి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్

- నిర్మాణాల కూల్చివేతతో కాంప్లెక్స్‌కు ఆదరణ

గోదావరిఖని: స్థానిక పోచమ్మ మైదానంలోని వివాదాస్పద స్థలంలోని నిర్మాణాల కూల్చివేతతో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించినప్పటికీ షాపింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో అందులోకి వెళ్లేందుకు వ్యాపారస్తులు విముఖత చూపించారు. ఎమ్మెల్యేగా ఎంఎస్ రాజ్‌ఠాకూర్ బాధ్యతలు స్వీకరించాక షాపింగ్ కాంప్లెక్స్‌ను వ్యాపారస్తులకు అనుకూలంగా మార్చారు. తర్వాత రోడ్ల వెడల్పు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈక్రమంలో షాపింగ్ కాంప్లెక్స్‌కు అడ్డంగా ఉన్న నిర్మాణాలను సింగరేణి యాజమాన్యం, మున్సిపల్ అధికారుల సహకారంతో కూల్చివేసింది. దీంతో ప్రధాన చౌరస్తా నుంచి రీగల్ షూమార్టు వరకు రోడ్డు విశాలంగా మారింది. షాపులు కోల్పోయిన వారికి మున్సిపల్ షాపింగ్‌లో దుకాణం పెట్టుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులతో కళకళలాడుతోంది. దీంతో ఈప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నేడు అందంగా కనిపిస్తున్న కాంప్లెక్స్

వైఎస్సార్ సంక్షేమ పథకాలు చిరస్మరణీయం



గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న నాయకులు



మంథని: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ధర్మారం: వైఎస్సార్‌కు నివాళి



కమాన్‌పూర్‌లో..



యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న నాయకులు



ముత్తారం: కేశనపెల్లిలో..

గోదావరిఖని/మంథని/యైటింక్లయిన్‌కాలనీ/ధర్మారం/ముత్తారం/కమాన్‌పూర్/రామగిరి: దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. జిల్లావ్యాప్తంగా రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలు చిరకాలం గుర్తించేలా పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌కే దక్కిందన్నారు.



రామగిరి: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మారంలో బీఆర్‌ఎస్ నాయకుల రాస్తారోకో

ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం రాస్తారోకో చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు అంబేడ్కర్ చౌరస్తాకు చేరుకుని కరీంనగర్–రాయపట్నం రాష్ట్ర రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకో విరమించాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు యత్నించినా రోడ్డుపైనే మీడియాతో మాట్లాడే ప్రయత్నం చేయగా పోలీసులు బలవంతంగా రాస్తారోకో విరమింపజేసే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో మేడారం సింగిల్‌విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డితో పాటు హెడ్‌కానిస్టేబుల్ భూమయ్యకు స్వల్పంగా గాయాలయ్యాయి. పార్టీ నాయకులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పుస్కూరి రామారావు, ఆవుల వేణుగోపాల్, చొప్పరి చంద్రయ్య, మూల మల్లేశం, కాంపెల్లి అపర్ణ, ఆవుల లత, శ్రీనివాస్, శ్రీనివాస్, తిరుపతి, రఫీ, రాంబాబు, దేవి అజయ్ పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గణపతికి ప్రత్యేక పూజలు



పూజల్లో సింగరేణి డైరెక్టర్ సూర్యనారాయణ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 ఏరియాలోని బంగ్లాస్ ఏరియాలో ప్రతిష్ఠించిన గణపతి వద్ద సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్‌వీ సూర్యనారాయణ, గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డైరెక్టర్ వెంట జీఎం లలిత్‌కుమార్ ఇతర అధికారులున్నారు.

మలవ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకే ఇవ్వాలి

కోల్‌సిటీ: లైసెన్స్ జారీ చేసిన సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకే మల వ్యర్థాలను తరలించే పని అప్పగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ప్రజలను కోరారు. మల్కాపూర్ శివారులో ఏర్పాటు చేసిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు మల వ్యర్థాలను తరలించడానికి ప్రైవేట్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకు లైసెన్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నగరపాలక సంస్థతోపాటు పరిసర గ్రామాల్లో సుమారు 17 సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలు పని చేస్తున్నట్లు గుర్తించామన్నారు. నగరపాలక సంస్థ లైసెన్స్‌డ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకే మల వ్యర్థాలను తరలించే పని అప్పగించడం ద్వారా, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పూర్తిస్థాయిలో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు.

సెమీ కండక్టర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లిరూరల్: జిల్లాకు చెందిన గిరిజన యువతకు సెంటర్ ఫర్ నానో ఫైనాన్స్ అండ్ ఇంజినీరింగ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు నుంచి గిరిజన పరిశోధన సమాచారం, విద్యాకమ్యూనికేషన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సెమికండక్టర్, ఫ్రాబ్రికేషన్ శిక్షణ నిర్వహిస్తున్నారని గిరిజన అభివృద్ధి అధికారి సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దివ్యాంగులకు వైద్యపరీక్షలు

పెద్దపల్లిరూరల్: జిల్లాలో దివ్యాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అలీంకో సంస్థ ద్వారా ఉపకరణాలు అందిస్తారని డీఈవో మాధవి తెలిపారు. పెద్దపల్లిలో మంగళవారం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేశారు. ఈ శిబిరం బుధవారం కూడా కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు తమ వైకల్య ధృవపత్రాలతో శిబిరానికి రావాలన్నారు. సీఎంవో కవిత, అలీంకో వైద్యులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• ఎలిగేడు ఎస్సైగా మధుకర్

ఎలిగేడు: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా ఎల్.మధుకర్ మంగళవారం విధుల్లో చేరారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఎలిగేడు పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐగా బదిలీ కాగా, ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సత్యనారాయణ రామగుండం బదిలీ ఆయ్యారు.

• పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లిరూరల్: పంచాయతీ, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు లింగమూర్తి కోరారు. పెద్దపల్లిలో మంగళవారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. నాయకులు బాబు, బాలకృష్ణ, శివ, సుమన్, మలంగు పాల్గొన్నారు.

• నిత్యావసరాలు పంపిణీ

పాలకుర్తి: బసంత్‌నగర్ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ మారేపల్లి సాంబయ్య కుటుంబానికి మంగళవారం జనసేన పాలకుర్తి మండల అధ్యక్షుడు బూస శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాంబయ్య కుటుంబసభ్యులకు నిత్యావసరాలు అందజేశారు.

• విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మంథనిరూరల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పఠనోత్సవాలను పురస్కరించుకుని సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంథని మండలం ఆరెంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పఠన పోటీలు నిర్వహించారు. మనోజ ప్రథమ, లాస్యశ్రీ ద్వితీయ బహుమతి సాధించారు. విజేతలకు సమత గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల నగదు బహుమతి అందజేశారు. పాఠశాల హెచ్ఎం సుజాత పాల్గొన్నారు.

• బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కమాన్‌పూర్: రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ బలపరిచే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ కోరారు. మండలంలోని రొంపికుంటలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. మేకల సంపత్‌యాదవ్, ఉప్పరి శ్రీనివాస్, చింతం తిరుపతి, కొండి అనిల్, అనిల్‌గౌడ్, సాయికుమార్, లక్ష్మిమల్లు, రవి, రాయలింగు, కుమార్, రాజయ్య, సతీశ్ పాల్గొన్నారు.

• ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడలు

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి క్రీడాపోటీలు మంగళవారంతో ముగిశాయి. మండలంలోని ఎలిగేడు, ధూళికట్ట, సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను జోనల్‌స్థాయికి ఎంపిక చేశారు. ఎంఈవో నరేంద్రచారి, పీడీలు ప్రణయ్, ఎల్.శ్రీనివాస్, వి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

• ఫొటో స్టూడియోల బంద్ విజయవంతం

జ్యోతినగర్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఫొటో స్టూడియోల బంద్ విజయవంతమైందని రామగుండం, అంతర్గాం, ఎఫ్‌సీఐ, ఎన్టీపీసీ ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దపల్లి నవీన్ పేర్కొన్నారు. నూతన రేట్ల అమలుకై రామగుండం ఎన్టీపీసీ పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం ఫొటో స్టూడియోల బంద్ నిర్వహించారు. పెరిగిన ముడి సరుకుల ధరలు ఫొటో స్టూడియోల నిర్వహణ భారం కారణంగా నూతన ధరల అమలుకు స్టూడియోలు బంద్ చేసి ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుందిళ్ల రాకేశ్, ప్రధాన కార్యదర్శి కావలి నరేశ్, కోశాధికారి బుర్ర వినయ్‌సాగర్, జాయింట్ సెక్రటరీ దబ్బెట రవి, ఆర్గనైజర్స్ కుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, రవి, రాజు, గోపాల్‌రెడ్డి, సీనియర్ ఫొటోగ్రాఫర్స్ శంకర్, రామస్వామి, రామలింగం, ప్రసాద్, కనకపాల్, రామస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

పాలకుర్తి: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఫొటో స్టూడియోలు బంద్ చేసి తమ సంఘీభావం ప్రకటించారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు వైద్య నరేశ్, ప్రధాన కార్యదర్శి మాదాసు భూమయ్య, కల్వల రామ్‌కుమార్, సాయిరాజ్, తాజుద్దీన్, కిషన్, వెంకటేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.


• వలంటీర్లకు అవగాహన

గోదావరిఖనిటౌన్: ప్రభుత్వ పీజీ, డిగ్రీ, జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం రెండోరోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం షీటీం, సైబర్ క్రైం ఆధ్వర్యంలో వలంటీర్లకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైం సీఐ కృష్ణమూర్తి, షీటీం సభ్యురాలు స్నేహలత వలంటీర్లకు సైబర్ క్రైం మోసాలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రోగ్రాం అధికారి దామరకొండ శంకర్ ఆధ్వర్యంలో వలంటీర్లు స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల మైదానంలోని పిచ్చిమొక్కలు, ముల్ల పొదలు తొలగించారు.

• నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

ఓదెల: మండలంలో ఈనెల 5న జరిగే గణపతి నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ పేర్కొన్నారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని 18మంది ఆపరేటర్లతో మంగళవారం ఎస్సై మాట్లాడారు. నిమజ్జనంలో ఎవరైనా డీజేలు వాడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం ఆపరేటర్లను ఓదెల ఇన్‌చార్జి తహసీల్దార్ సతీశ్ ఎదుట బైండోవర్ చేశారు.

ఆ దారంతా గుంతలమయమే..



ఓదెల: మండలంలోని పొత్కపల్లిలో పోలీస్‌స్టేషన్ నుంచి గ్రామంలోని లెవల్ క్రాసింగ్ గేట్ వరకు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. సుల్తానాబాద్ నుంచి జమ్మికుంటకు పొత్కపల్లి మీదుగా అనేక వాహనాలు వెళ్తాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి ఉండడంతో కాలినడకన వెళ్లేందుకు కూడా ఇబ్బంది పడతున్నామని స్థానికులు వాపోతున్నారు. వెంటనే రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గణేశ్ మండపాల్లో ప్రత్యేక పూజలు



యైటింక్లయిన్‌కాలనీ: పూజల్లో కాంగ్రెస్ నాయకులు



మంథనిరూరల్: సూరయ్యపల్లిలో..



కమాన్‌పూర్: కుంకుమ పూజలో మహిళలు



ఫెర్టిలైజర్‌సిటీ: శాంతినగర్‌లో 108రకాల నైవేద్యాలు



పెద్దపల్లిరూరల్: పెద్దబొంకూర్‌లో..



జూలపల్లిలో..

పెద్దపల్లిరూరల్/యైటింక్లయిన్‌కాలనీ/సుల్తానాబాద్/ఎలిగేడు/జూలపల్లి/కమాన్‌పూర్/కాల్వశ్రీరాంపూర్/ఫెర్టిలైజర్‌సిటీ/ఓదెల/మంథనిరూరల్: జిల్లావ్యాప్తంగా గణేశ్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో నెలకొల్పిన వినాయక మండపాల్లో మంగళవారం భక్తులు గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గణనాథునికి నైవేద్యాలు సమర్పించారు.

ఏరియాలోని సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని: ఏరియాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో మంగళవారం జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికవాడల్లో దోమల నివారణకు ఫాగింగ్ ఏర్పాటు చేయాలని, సింగరేణి, కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ చిట్టీలు అందజేయాలని డిమాండ్ చేశారు. జీఎం కార్యాలయంలో బైక్ షెడ్ నిర్మించాలన్నారు. సమావేశంలో యాజమాన్యం నుంచి ఎస్‌వోటూ జీఎం రమేశ్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, యూనియన్ నాయకులు ఆరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, మహేశ్, వెంకట్‌రెడ్డి రాజు, మల్లికార్జున్ పాల్గొన్నారు.



సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు

సింగరేణి సంస్థలో పెరిగిన రాజకీయ జోక్యం

రామగిరి: సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిందని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెంలో తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న శ్రేణులకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. సింగరేణి సంస్థ 2024–25లో సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలని, 35శాతం వాటా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య, నాయకులు పింగిలి సంపత్‌రెడ్డి, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఈసంపల్లి రమేశ్, వేముల రవిశంకర్, సైండ్ల సత్యనారాయణ, గండి శ్రీనివాస్, సంతోష్‌గౌడ్, ఉదయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్: వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

సుల్తానాబాద్: వినాయకుడి నిమజ్జనం చేసే ప్రాంతంలో గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచుకోవాలని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి సూచించారు. సుల్తానాబాద్ ఊర చెరువు వద్ద మండల అధికారుల బృందంతో కలిసి మంగళవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఎస్సైలు శ్రవణ్‌కుమార్, అశోక్‌రెడ్డి, తహసీల్దార్ బషీరొద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేశ్, ఏఈ రాజ్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలి

పట్టణంలోని పూసాల, శాస్త్రినగర్, సుగ్లాంపల్లిలో చెరువుల వద్ద నిమజ్జనం చేసే ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ రమేశ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు సూచించిన విధంగా కాలనీల నుంచి వినాయక మండపాల నిర్వాహకులు చెరువులో నిమజ్జనం చేసేందుకు రావాలని ఆయన సూచించారు.

నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

రామగుండం: గణపతి నిమజ్జనం వేడుకలను పురస్కరించుకొని మంగళవారం తహసీల్దార్ రవీందర్ పటేల్, ఎంపీడీవో బైరి వేణుమాధవ్, ఎస్సై వెంకటస్వామి, వివిధ పార్టీల ప్రతినిధులు గోలివాడ గోదావరినది తీర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈనెల 5వ తేదీన నిర్వహించే నిమజ్జనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

జూలపల్లి: మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దారు జక్కని స్వర్ణ సూచించారు. మండల కేంద్రంలోని సమావేశ మందిరంలో నవరాత్రి మండపాల నిర్వహణ బాధ్యులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఎస్ఐ సనత్‌కుమార్, ఎంపీడీవో పద్మజ, తదితరులు పాల్గొన్నారు.




రామగుండం: గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎన్టీపీసీ మేడిపల్లి రోడ్‌లో నిర్మాణాల కూల్చివేత

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి రోడ్డు వెడల్పులో భాగంగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో కూల్చివేతలు చేపట్టారు. మంగళవారం మాజీ కార్పొరేటర్ ఎన్వీ రమణారెడ్డి నిర్మాణాన్ని కూల్చివేత చేపట్టారు. కోర్టులో పిటిషన్ వేశామని, ముందస్తు సమాచారం, మార్కింగ్ లేకుండా కూల్చివేయడం ఏంటని ఆయన అధికారులను ప్రశ్నించారు. కూల్చివేత క్రమంలో కార్పొరేటర్ భార్య హైమావతి సొమ్మసిల్లి పడిపోగా స్థానికులు ఆస్పత్రికి తీసుకెళ్లారు.

ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు

రామగుండం కార్పొరేషన్‌లో ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మానుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి అన్నారు. మేడిపల్లి రోడ్‌లో నిర్మాణాల కూల్చివేత అక్రమంగా ఉందని ఆయన ఆరోపించారు. గోదావరిఖని, లక్ష్మీనగర్, మేడిపల్లి రోడ్, రామగుండంలో కూల్చివేతలు చేపట్టడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజాపాలన పేరుతో ఇలాంటి పనులు కొనసాగిస్తే ప్రజలు తిరగబడే రోజులు రానున్నాయని ఆయన అన్నారు.



సొమ్మసిల్లి పడిపోయిన మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి భార్య హైమావతి